సాక్షి పల్నాడు

7

గురువారం । 31 । అక్టోబర్ । 2024



శివాలయంలో చండీ హోమం

కొల్లిపర: స్థానిక ప్రసిద్ధ శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీముక్తేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం చండీ హోమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



పోలీస్ అమరవీరులకు నివాళులు

మేడికొండూరు: పోలీసు అమరవీరుల దినోత్సవంలో భాగంగా పేరేచర్ల జంక్షన్‌లో బుధవారం రాత్రి శ్రద్ధాంజలి ఘటించారు. సీఐ మీరా సాహెబ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మాసశివరాత్రి వేడుకలు



నకరికల్లు: నర్సింగపాడులో వేంచేసి ఉన్న అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం, మరకత లింగ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయాల్లో మాసశివరాత్రి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.

న్యూస్‌రీల్

త్రికోటేశ్వరుడికి రూ.49,93,142 ఆదాయం



నరసరావుపేట రూరల్: కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి దేవస్థానం హుండీల ద్వారా రూ.49,93,142 ఆదాయం లభించినట్టు ఈవో దాసరి చంద్రశేఖర్ తెలిపారు. ఆలయ హుండీల లెక్కింపు బుధవారం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. 104రోజులకు హుండీల ద్వారా రూ.45,40,704, అన్నదాన హుండీ ద్వారా రూ.4,52,438 ఆదాయం లభించినట్టు వివరించారు. హుండీ లెక్కింపులో భక్త సమాజం ప్రతినిధులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లేరు వాగులోకి దూసుకెళ్లిన టిప్పర్



మాచవరం: మండలంలోని నాగేశ్వరపురం తండా సమీపంలోని పిల్లేరు వాగులోకి టిప్పర్ దూసుకెళ్లిన ఘటన బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గత నాలుగు రోజులుగా చప్టాపై నీరు పారుదల ఆగిపోయింది. ఈ మార్గాన ఇసుక లారీలు, ట్రిప్పర్లు, ఇతర వాహనాలు రాకపోకలు సాగుతున్నాయి. నాగేశ్వరపురం వైపు నుంచి బెల్లంకొండ మండలానికి వెళుతున్న టిప్పర్ మూల మలుపు వద్ద అదుపుతప్పి వాగులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

పిడుగుపాటుకు రైతు మృతి



అంబడిపూడి(క్రోసూరు): అచ్చంపేట మండలంలోని అంబడిపూడిలో బుధవారం పిడుగుపాటుకు గురై రైతు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన రైతు కూనిసెట్టి నారాయణ(35) పత్తి పొలంలో పనులు ముగించుకుని ఇంటికి వస్తుండగా, సమీపంలో పిడుగు పడి మృతి చెందాడు. పక్క పొలంలోని కూలీలు చూసి మృతదేహాన్ని ఇంటికి తరలించారు. మృతుడికి భార్య , ఇద్దరు సంతానం ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.

నేలకొరిగిన భారీ వృక్షం



సత్తెనపల్లి: గాలి, వర్షం కారణంగా బుధవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలోని భారీ చింత చెట్టు కూలింది. పెద్ద పెద్ద కొమ్మలు కార్యాలయ ప్రహరీ గోడ మీద నుంచి రోడ్డుపై పడటంతో ట్రాఫిక్ స్తంభించింది. విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. గోడను ఆనుకుని ఉన్న టీ, స్టాంప్‌ల విక్రయ దుకాణంతో పాటు ద్విచక్ర వాహనంపై కూడా కొమ్మలు పడటంతో అవి ధ్వంసం అయ్యాయి. నిత్యం స్టాంపు వెండర్లు, భూముల కొనుగోలు, అమ్మకందారులు, కోర్టుకు వచ్చే కక్షిదారులతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో జనసంచారం ఎక్కువగా ఉంటుంది. అయితే, ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. పట్టణ పోలీసులు, మున్సిపల్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని చింతచెట్టు కొమ్మలను తొలగించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.

మిర్చి యార్డు పర్సన్ ఇన్‌చార్జిగా భార్గవ్ తేజ బాధ్యతల స్వీకరణ

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డు పర్సన్ ఇన్‌చార్జిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా యార్డు ఆవరణలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యార్డులో పర్యటించారు. క్రయవిక్రయాల తీరు, ప్రస్తుతం మిర్చి ధరలు, బిడ్డింగ్ విధానం, రైతులకు గిట్టుబాటు ధర లభ్యత తదితరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. మిర్చి కమీషన్ షాపులు, రైతు విశ్రాంతి భవనం, ఉచిత భోజన శాల, ఇతర వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా భార్గవ్ తేజ మాట్లాడుతూ.. రాబోవు మిర్చి సీజన్ నాటికి యార్డులో పెండింగ్ పనులను పూర్తి చేస్తామని తెలిపారు.

హరిత దీపావళితో
ఆనంద రవళి

- కొత్త సంప్రదాయానికి స్వాగతం పలుకుదాం
- పర్యావరణ హితంగా పండగ జరుపుకుందాం
- ఎకో టపాసులతో పర్యావరణానికి మేలు
- రసాయన టపాసులతో ధ్వని, వాయు కాలుష్యాలు
- ఆరోగ్యానికి హానికరం

> అమావాస్య చీకటిని జయించి సంతోషాలను పూయించే పండుగ దీపావళి. ఈ నెల 31న నరక చతుర్దశి (దీపావళి) సందర్భంగా ఆనందోత్సాహాల మధ్య కాంతుల పండగను జరుపుకునేందుకు ప్రతి ఒక్కరూ ఉవ్విళ్లూరుతున్నారు. ఈ క్రమంలో పర్యావరణ పరిరక్షణకు ఎకో ఫ్రెండ్లీ టపాసుల్ని వినియోగించాలని పలు స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ ప్రేమికులు సూచిస్తున్నారు. దీపావళి కాంతులు ప్రతి ఇంటా వెదజల్లాలంటే జాగ్రత్తలు తప్పనిసరి. ఎలాంటి అపశ్రుతి చోటు చేసుకోకుండా ప్రకృతికి మేలు చేసేలా సంతోషంగా దీపావళిని జరుపుకోవాలని కోరుతున్నారు. – సత్తెనపల్లి

రంగులు విరజిమ్ముతూ పెద్దపెద్ద శబ్దాలు చేస్తూ అందరినీ ఆకట్టుకునే టపాసులు లేకుండా దీపావళి పండుగ పూర్తి కాదనుకుంటారు. దీనివల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. బాణసంచాలో వాడే రసాయనాలు అనారోగ్యానికి కారణమవుతున్నాయి. వీటికి చెక్ పెడుతూ ఎకో ఫ్రెండ్లీ కాకర్స్ అందుబాటులోకి వస్తున్నాయి. కాన్ఫెట్టీ, ఫ్లవర్ పవర్, ఫేక్ నోట్, బర్డ్స్, స్నేక్ మిక్స్, ఫ్లవర్ పార్ట్స్, పెన్సిల్ లాంటి పేర్లతో మార్కెట్‌లో దొరుకుతున్నాయి. ఇవి మామూలు బాణసంచాలా వాతావరణానికి పెద్దగా హాని కలిగించవు. వీటిని ధ్వని పరిమిత దూరం వరకే ఉంటుంది. కాలుష్యం కలిగించని రంగురంగుల మెరుపులను వెదజల్లుతాయి. గన్ పౌడర్, ఫాస్ఫేట్‌ను మాత్రమే ఉపయోగించి ఆధునిక టెక్నాలజీతో ఈ వెరైటీ బాణాసంచాను తయారు చేస్తున్నారు.

టపాసుల్లో పలు రసాయనాలు

బాణసంచా తయారు చేయాలంటే రసాయనాల్ని వాడాల్సిందే. కాపర్, కాడ్మియం, సీసం, మెగ్నీషియం, జింక్, సోడియం, అల్యూమినియం, అమ్మోనియం, పొటాషియం, సల్ఫర్, బొగ్గు వాడతారు. ఒక్కో రకం టపాసును తయారు చేసేందుకు ఒక్కో రసాయనాన్ని వినియోగిస్తారు.వీటిని కాల్చినప్పుడు అందులోని రసాయనాలు మండి విషపూరిత వాయువులు విడుదలవుతాయి. వాటిని పీల్చితే చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.



ఎకో ఫ్రెండ్లీ టపాసులు

సుప్రీం కోర్టు పరిమితులు

పూర్తిగా బాణసంచాను కాల్చడం నిషేధించాలంటూ గతంలో ముగ్గురు చిన్నారులు తరపున వారి తల్లిదండ్రులు సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేశారు.

రసాయనాలు వల్ల కలిగే ఇబ్బందులు...

కాపర్	చిరాకు
కాడ్మియం	రక్తప్రసరణలో ఇబ్బంది
సీసం	నరాల వ్యవస్థపై ప్రభావం
మెగ్నీషియం	మానసిక స్థిమితం కోల్పోయే ప్రమాదం
జింక్	జ్వరం, వాంతులు
సోడియం, బేరియం	కాల్చడం(బర్న్స్)

బాణసంచాను పూర్తిగా నిషేధించడం అసాధ్యమని ఉన్నత న్యాయస్థానం తీర్పులో పేర్కొంటూ, కొన్ని పరిమితులను విధించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రి 10గంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య టపాసులు కాల్చరాదని, భారీ శబ్దాలు చేసే వాటిని కాల్చకూడదని సూచించింది. ప్రత్యేకించి పండుగ రోజుల్లో రాత్రి 8 నుంచి 10 గంటల వరకు మాత్రమే బాణసంచా కాల్చాలని తీర్పులో ఆదేశించింది. దక్షిణాది రాష్ట్రాల ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రోజులో ఏవైనా రెండు గంటల పాటు కాల్చుకోవచ్చని సడలింపు ఇచ్చింది. బాణసంచాల వల్ల పర్యావరణాన్ని కలిగే నష్టాలపై సమాజంలో చైతన్యం తీసుకు రావాల్సిందిగా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలిని ఆదేశించింది.



మట్టి ప్రమిదలే ముద్దు

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. బంధుమిత్రులకు మిఠాయిలు పంచడం, ఇంటికి విద్యుత్ కాంతులు వెదజల్లేలా అలంకరణ చేసుకోవడంతో పాటు వివిధ ఆకృతుల్లో ఉండే ప్రమిదల్ని వెలిగించాలి. ఒకవేళ పిల్లలు బాణసంచా కావాలని మారాం చేస్తే వాటిని కాల్చడం వల్ల కలిగే నష్టాల్ని వివరించి నచ్చ చెప్పేందుకు ప్రయత్నించాలి.



మట్టి ప్రమిదలు



కార్తిక పూజలకు వేళాయె

పెదకాకాని శివాలయంలో ఏర్పాట్లు



పూజలు అందుకుంటున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి

పెదకాకాని: దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీభ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో కార్తిక మాసానికి సంబంధించి ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఆలయ అధికారి, ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. కార్తిక మాసం శుద్ధ పాడ్యమి నవంబర్ 2 నుంచి డిసెంబర్ ఒకటో తేదీ వరకు రానుంది. ఆలయంలో కార్తిక మాసం సందర్భంగా నిత్యం ఉదయం మహన్యాస పూర్వక రుద్ర జప, రుద్రహోమం, ఏకాదశ రుద్రాభిషేక పూజలు నిర్వహించనున్నారు. పరోక్ష అభిషేక పథకాన్ని కూడా అధికారుల ప్రవేశపెట్టారు. రూ. 2,000 చెల్లించిన వారికి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపించనున్నారు. నవంబర్ 26న భక్తులతో సామూహిక లక్ష బిల్వార్చన ఉంటుంది. నవంబరు 29న మాస శివరాత్రి రోజు పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పూజలు జరిపించనున్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్‌లను ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు. భక్తులు ఇబ్బంది పడకుండా త్వరగా దర్శనం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసు, అగ్నిమాపక, పంచాయతీరాజ్, ఆరోగ్య శాఖల సిబ్బంది సేవలు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. కార్తిక పౌర్ణమి నాడు కోటి దీపోత్సవం ఉంటుందని చెప్పారు. పర్వదినాల్లో ప్రత్యేక పూల అలంకారం, విద్యుద్దీపాల అలంకరణ ఉంటుందని వివరించారు.

బెల్ట్ షాపులపై కఠిన చర్యలు

- ఎక్సైజ్ డీసీ శ్రీనివాసరావు
- ఎమ్మార్పీకే మద్యాన్ని విక్రయించాలి

నరసరావుపేట టౌన్: బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ డెప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు చెప్పారు. ఎక్సైజ్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఎక్కడా బెల్ట్ షాపులు నిర్వహించకూడదని, పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసిన దుకాణం లైసెన్స్‌ను కూడా సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీకే విక్రయించాలని ఆదేశించారు. దుకాణాల్లో సీసీ కెమెరాలతో పాటు ధరల పట్టికను ప్రదర్శించాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యాన్ని అక్రమంగా తీసుకువచ్చి విక్రయించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచినట్టు వెల్లడించారు. జిల్లాలో 11 ప్రాంతాల్లో నాటుసారా తయారీ కేంద్రాల్ని గుర్తించామని పేర్కొన్నారు. నాటుసారా తయారీదారులతో పాటు, ఇతర రాష్ట్రాల మద్యాన్ని అక్రమంగా తీసుకువచ్చే వారిపై అవసరమైతే పీడీ యాక్ట్ పెడతామని ఎస్పీ స్పష్టంచేశారు. ప్రభుత్వం నిర్దేశించిన అంశాలపై మంగళవారం నుంచి దాడులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రత్యేక బృందాలు దాడులు జరిపి కేసులు నమోదు చేస్తున్నాయని వెల్లడించారు. రెండు రోజుల్లో 14 కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. సమావేశంలో ఈఎస్ మణికంఠ, ఏఈఎస్ రవీంద్ర, సీఐ సోమయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

కార్తిక మాసోత్సవాలకు అమరేశ్వరాలయం ముస్తాబు

- పంచారామ భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు
- త్వరితగతిన దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు

అమరావతి: ప్రసిద్ధ శైవ క్షేత్రమైన అమరావతి అమరేశ్వరాలయం కార్తిక మాసోత్సవాలకు ముస్తాబవుతోంది. సామాన్య భక్తులతో పాటు పంచారామ యాత్రికులకు స్వామి దర్శనం త్వరితగతిన జరిగేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో సునీల్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన దేవాలయంలో చేసిన ప్రత్యేక ఏర్పాట్ల గురించి వివరించారు. నవంబరు 2వ తేదీ నుంచి ప్రారంభమయ్యే కార్తిక మాసంలో భక్తులకు వసతి, ఉచిత దర్శనం, ప్రసాదం, పరిమిత స్థాయిలో అన్నదానానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్నాన ఘట్టాలలో తాత్కాలిక మరుగుదొడ్లు, స్త్రీలు దుస్తులు మార్చుకునే గదులు తదితర సౌకర్యాలను కల్పిస్తున్నామని చెప్పారు. పారిశుద్ధ్య సిబ్బందిని పెంచి ఆలయ పరిశుభ్రంగా ఉంచుతామని చెప్పారు.

ప్రతి సోమవారం ప్రత్యేక అభిషేకాలు

ఆలయంలో పంచారామాలను సందర్శించే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో సునీల్ కుమార్ తెలిపారు. స్వామి దర్శనం, ప్రసాదం అందించడం తదితర కార్యక్రమాలు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. స్నాన ఘాట్ల వద్ద పంచారామాల బస్సులు నిలపడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుండటంతో ప్రధాన రోడ్డుకు ఇరువైపులా వాటిని నిలిపే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఆదివారం, సోమవారాల్లో తెల్లవారుజామున 3గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తామని తెలిపారు. సాయంత్రం 4గంటల వరకు అమరేశ్వరునికి అభిషేకాలు నిర్వహిస్తామని, రాత్రి 10 గంటల వరకు ఆలయాన్ని తెరచి ఉంచుతామని వివరించారు. భక్తుల పరోక్షంలో కార్తిక మాస నిత్యాభిషేక పథకం ద్వారా అమరేశ్వరస్వామికి అభిషేకాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి సోమవారం అమరేశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకాలను సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తామని వెల్లడించారు. బాలచాముండేశ్వరీ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహిస్తామని తెలిపారు. కార్తిక పౌర్ణమి నాడు కృష్ణానదిలో స్వామికి తెప్పోత్సవం, అనంతరం జ్వాలామాలికా దీపోత్సవం నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్తిక మాసం నెలరోజుల పాటు దేవాలయ పరిసర ప్రాంతాలలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం వందమంది పోలీసులు విధులు నిర్వహిస్తారని ఈవో వెల్లడించారు.



అమరేశ్వరస్వామి

కళ తగ్గిన రిటైల్ వ్యాపారం



సత్తెనపల్లి రోడ్డు స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లో సరుకు సర్దుకుంటున్న వ్యాపారులు



దుకాణ యజమానులతో మాట్లాడుతున్న ఆర్డీవో మధులత, తహసీల్దార్ వేణుగోపాలరావు

- గత ఏడాది కంటే తగ్గిన 20 షాపులు
- హోల్‌సేల్ వ్యాపారంతో నష్టాలే అంటున్న వ్యాపారులు
- షాపుల ఏర్పాటుకు వెనుకంజ

నరసరావుపేట: ఈ ఏడాది బాణసంచా రిటైల్ వ్యాపారులు వెనుకంజ వేశారు. గతేడాది షాపులను ఏర్పాటు చేసేందుకు ఉత్సాహం చూపించిన వ్యాపారులు ఈసారి పెద్దగా ఆసక్తి చూపలేదు. హోల్‌సేల్ దుకాణాలు పెరగడం, వాతావరణం అనుకూలించకపోవడంతో షాపుల్ని తగ్గించుకున్నారు. ప్రతి ఏడాది సత్తెనపల్లి రోడ్డులోని డీఎస్ఏ స్టేడియంలో షాపులు ఏర్పాటు చేస్తున్నారు. గతేడాది 47 షాపులను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది కేవలం 26తోనే సరిపెట్టారు. షాపుల ఏర్పాటుకు మున్సిపల్, అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ అధికారులకు ఫీజులు చెల్లించి ముందస్తుగా వ్యాపారులు అనుమతి తీసుకున్నారు. ప్రభుత్వం వీరికి కేవలం ఒకరోజుకే షాపులు పెట్టుకునేందుకు అనుమతి ఇచ్చింది. బుధవారం మున్సిపల్ సిబ్బంది స్టేడియంలో షాపులు ఏర్పాటు చేసేందుకు మార్కింగ్ ఇవ్వడంతో వ్యాపారులు తాత్కాలిక టెంట్లలో సరుకు పెట్టి సర్దుకున్నారు.

హోల్‌సేల్ దెబ్బ

బుధవారం సాయంత్రం నుంచి పండగ రోజు సాయంత్రం వరకు ముమ్మరంగా వ్యాపారం జరగాల్సివుంది. అయితే, పట్టణంలో ఏడుగురు హోల్‌సేల్ వ్యాపారులు కూడా బాణసంచాను విక్రయిస్తున్నారు. దీన్ని రిటైల్ వ్యాపారులు వ్యతిరేకిస్తున్నారు. హోల్‌సేల్ వ్యాపారులు రిటైల్ వ్యాపారం కూడా చేస్తూ రోజుకు రూ.30లక్షల మేరకు సరుకు విక్రయిస్తున్నారని వాపోతున్నారు. దీని వల్ల తమ దగ్గరకు కొనుగోలుదారులు రాక నష్టం వస్తోందని రిటైల్ వ్యాపారులు వాపోతున్నారు. గతేడాది షాపులు పెట్టిన వారందరికీ నష్టాలు రావడంతోనే ఈ ఏడాది ముందుకురాలేదని చెబుతున్నారు. కాగా, గతేడాది కంటే ఈసారి పది శాతం వరకు ధరలు పెరిగాయని రిటైల్ వ్యాపారులు పేర్కొన్నారు.

భద్రతా మార్గదర్శకాలు పాటించాలి

షాపుల ఏర్పాటును ఆర్డీవో కె.మధులత, తహసీల్దార్ వేణుగోపాలరావు బుధవారం పరిశీలించారు. నిబంధనలు పాటించాలని వ్యాపారులకు సూచించారు. పట్టణ పోలీసు సీఐలు చరణ్, హైమారావుకు పలు సూచనలు చేశారు. పటాసుల నిల్వ, విక్రయాల్లో భద్రత, మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని చెప్పారు.

పండగను ఆనందంగా జరుపుకోవాలి

జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



నరసరావుపేట: జిల్లా ప్రజలందరూ కుటుంబ సమేతంగా దీపావళిని ఆనందంగా నిర్వహించుకోవాలని ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా జిల్లాలో అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా తీసుకున్న ముందస్తు చర్యలు, ప్రజలు పాటించాల్సిన నిబంధనల గురించి బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బాణసంచా తయారీ కేంద్రాలు, నిల్వ చేసే గోడౌన్‌లు, దుకాణాలకు తప్పనిసరిగా ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి ఉండాలని తెలిపారు. నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జిల్లాలో అనధికారంగా బాణసంచా తయారీ, విక్రయాలు, నిల్వలు చేపట్టే వారిని గుర్తించి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేటు వద్ద బైండోవరు చేస్తామనిని తెలిపారు. దుకాణాలు నివాస ప్రాంతాలకు నిర్దిష్ట దూరంలో ఉండాలని, అధికారులు సూచించిన ప్రదేశాల్లోనే ఏర్పాటు చేసుకోవాలని వ్యాపారులకు సూచించారు. ప్రతి దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధక సిలెండర్లు, రెండు బకెట్ల పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన తెలిపారు. పోలీస్ అధికారులు వారి పరిధిలోని బాణసంచా తయారీ కేంద్రాలు, దుకాణాలు, నిల్వ ఉంచిన గోడౌన్‌లను సందర్శించి లైసెన్స్‌లు తనిఖీ చేయాలని ఎస్పీ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు, నిల్వలకు సంబంధించిన సమాచారం ఉంటే ప్రజలు 100, 112 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆయన కోరారు.





దీపావళి సందడి

నరసరావుపేటలోని సత్తెనపల్లి రోడ్డు స్టేడియంలో ఏర్పాటు చేసిన షాపుల్లో టపాసులు కొనుగోలు చేస్తున్న పట్టణ ప్రజలు - నరసరావుపేట



క్లుప్తంగా

ఏసీఏ బి, సి జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభం


ఎం.పూర్ణచంద్ర (5 వికెట్లు, బి గ్రూప్)

నరసరావుపేట ఈస్ట్: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏసీఏ ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ఏసీఏ అండర్–19 రాష్ట్ర జట్టు ఎంపిక మ్యాచ్‌ల్లో భాగంగా బుధవారం ఏసీఏ–బి, ఏసీఏ–సీ జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఏసీఏ–సి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 56.3 ఓవర్లకు 214 పరుగులు చేసింది. జట్టులోని బి.మనుదర్శన్ 56 పరుగులు చేశాడు. ఏసీఏ–బి బౌలర్ ఎం.పూర్ణచంద్ర 14 ఓవర్లలో 45 పరుగులు ఇచ్చి 5 వికెట్లు సాధించాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఏసీఏ–బి జట్టు మొదటిరోజు ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ నష్టపోయి 16 పరుగులు చేసింది. మ్యాచ్‌ను గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎస్.సీతాపతిరావు పర్యవేక్షించారు.

సేకరణతో కోల్పోనున్న భూముల పునఃపరిశీలన


నర్సరీ నిర్వాహకుల భూములను పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

రెంటచింతల: మండలంలో మాచర్ల – దాచేపల్లి బైపాస్ రోడ్డు(ఎన్‌హెచ్–167 ఏడీ) ఏర్పాటు వలన మండలంలో నర్సరీ నిర్వాహకులు కోల్పోయిన భూముల వివరాలను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశాల మేరకు జిల్లా ఉద్యానశాఖ అధికారి సీహెచ్ వి.రమణారెడ్డి నేతృత్వంలోని బృందం బుధవారం పునఃపరిశీలించారు. మండలంలోని పాలువాయి జంక్షన్, రెంటచింతల గ్రామాల పరిధిలో బైపాస్ రోడ్డుకోసం సేకరించిన ఏడుగురికి సంబంధించిన నర్సరీల భూములకు నష్టపరిహారం చెల్లింపు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో ఇప్పటికీ నర్సరీలు వినియోగంలో ఉన్నాయా.. ఉన్నా ఎందువలన నష్టపరిహారం చెల్లింపు నిలిచిపోయిందో వివరాలు సేకరించారు. షేడ్ నెట్ కొలతలను (ఎత్తు)బట్టి చదరపు అడుగుకు రూ. 560, రూ. 400, రూ. 260 పరిహారం భూములు కోల్పోయిన నర్సరీల నిర్వాహకులకు చెల్లించాల్సి ఉందని జిల్లా ఉద్యాన అధికారి సీహెచ్ వి.రమణారెడ్డి తెలిపారు. నివేదికను కలెక్టర్ అరుణ్‌బాబుకు సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ శాస్త్రవేత్త అంబటి రజని, గురజాల ఉద్యానశాఖ అధికారి వై.మోహన్, ఉద్యానశాఖ ఇంజినీర్ ఎం.బద్దునాయక్, గ్రామ ఉద్యానశాఖ సహాయకులు పవన్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతో ఆనందమయం

- బాణసంచా కాల్చడంలో తగిన జాగ్రత్తలు అవసరం
- తుంటరితనంతో జీవితాలు చీకటిమయం



సత్తెనపల్లి: దీపావళిని వేడుకగా జరుపుకొనే క్రమంలో చాలా ప్రాంతాల్లో ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు గాయపడుతున్నారు. టపాసులు పేల్చే సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. చాలా ఎక్కువ తీక్షణమైన వెలుగు, దానితోపాటు వెలువడే వేడి, మంట... ఈ మూడు అంశాలతో కళ్లకు తీవ్ర ప్రమాదం పొంచి ఉంది. బాణసంచాలోని రసాయనాలతో కళ్లు దెబ్బతినే అవకాశం ఉంది. సల్ఫర్, గన్‌పౌడర్ లాంటి రసాయనాల ప్రభావం వల్ల కళ్ల నుంచి నీరు కారడం, కళ్ల మంటలు, దురద వంటి ప్రభావాలు ఉంటాయి. ఒక్కోసారి కళ్లు పూర్తిగా కనబడకుండా పోతాయి.


సత్తెనపల్లిలో విక్రయానికి సిద్ధం చేసిన బాణసంచా

ప్రమాదాల నివారణ, జాగ్రత్తలు ఇలా..

- టపాసులు వెలిగించిన వెంటనే దూరంగా జరగాలి. టపాసులపై వంగి చూడడం మంచిది కాదు.
- కంటికి రక్షణగా ప్లెయిన్ అద్దాలు వాడటం మంచిది.
- పేరున్న సంస్థలు తయారు చేసిన టపాసులనే ఎంపిక చేసుకోవాలి. అన్ని అనుమతులు ఉన్నచోటే టపాసులు కొనుగోలు చేయాలి.
- పిల్లలు, యువకులు, మహిళలు ఇలా ఎవరు ఏ రకం టపాసులు కాల్చాలో ముందే నిర్ణయించుకొని కొనాలి. ఆ ప్రణాళిక మేరకే కాల్చాలి.
- ప్రమాదవశాత్తు కంటికి ఏదైనా గాయమైతే వెంటనే కంటి డాక్టర్‌ను సంప్రదించాలి.
- బాణసంచాను కిచెన్, పొయ్యి ఉన్న ప్రాంతాల్లో ఉంచకూడదు.
- బాణ సంచా కాల్చేటప్పుడు వదులుగా ఉన్న దుస్తులు ధరిస్తే అవి వేలాడుతూ అంటుకునే ప్రమాదం ఉంది. కొద్దిగా బిగుతైన కాటన్ దుస్తులను మాత్రమే ధరించాలి.
- టపాసులను మరీ ఒంగి కాల్చకూడదు. పేలితే ఒళ్లు కాలే ప్రమాదం ఉంది.
- బాణసంచా కాల్చే సమయంలో రెండు బకెట్లలో నీళ్లు సిద్ధంగా ఉంచుకోవాలి.
- చర్మం కాలితే కంగారు పడకుండా గాయంపై మంట తగ్గేవరకు నీటిని పోయాలి.
- కాలిన గాయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ రుద్దకూడదు.
- చేతివేళ్లు తీవ్రంగా కాలితే వేళ్లు అతుక్కుపోయే ప్రమాదం ఉంటుంది. అందుకే వాటి మధ్య తడిగుడ్డ ఉంచాలి.
- ప్రమాదం జరిగితే వీలైనంత త్వరగా సమీపంలోని డాక్టర్‌ను సంప్రదించాలి.
- మరింత శబ్దం కోసం కుండలు, రేకు డబ్బాలు, గాజు వస్తువుల్లో బాణసంచా ఉంచి కాల్చకూడదు. అవి పేలినప్పుడు వేగంగా విస్తరించే పెంకుల వల్ల చర్మం, కళ్లు, ఇతర అవయవాలు తీవ్రంగా గాయపడే ప్రమాదం ఉంది.
- చిన్నపిల్లలను ఎత్తుకొని బాణసంచా కాల్చకూడదు. పెద్దవాళ్ల సహాయం లేకుండా పిల్లలు వాళ్ళంతట వాళ్లే కాల్చడం సరికాదు. పిల్లలు కాల్చేటప్పుడు పెద్దలు పక్కనే ఉండి వారిని జాగ్రత్తగా గమనించాలి.
- అప్పుడే పుట్టిన చిన్నారులు, పిల్లలు, గర్భిణులు, వృద్ధులపై బాణసంచా శబ్దాలు ఎక్కువ ప్రభావం చూపుతాయి. ప్రధానంగా చెవులు దెబ్బతింటాయి. కొన్ని టపాసుల శబ్దం 100–120 డెసిబెల్స్ వరకూ ఉంటుంది. సాధారణంగా మన చెవి ఏడు డెసిబెల్స్ శబ్దాన్ని హాయిగా వినగలుగుతుంది. ఆపై పెరిగే శబ్దం చెవిని ఇబ్బంది పెడుతుంది. కాబట్టి చెవులను రక్షించుకోవడానికి ఇయర్ ప్లగ్స్ కొంత మేరకు ఉపయోగపడతాయి.
- పెద్ద శబ్దాలతో పేలే టపాసులు కాకుండా చాలా తక్కువ శబ్దంతో పూల లాంటి వెలుగులు కురిపించే చిచ్చుబుడ్లు, కాకర వత్తులు, పెన్సిళ్లు, భూచక్రాలు వంటివి కాల్చడం మంచిది.
- భూచక్రాలు, చిచ్చుబుడ్లు కూడా ఒక్కోసారి పేలే ప్రమాదం ఉంది. వీటిని అగ్గిపుల్లలతో కాకుండా కాకర వత్తులతో కాల్చడం మంచిది.

కొంగొత్త వెలుగులు తేవాలి

జిల్లా ప్రజలకు కలెక్టర్ అరుణ్‌బాబు దీపావళి శుభాకాంక్షలు

నరసరావుపేట: కోటి దీపాల దీపావళి ప్రజలందరి జీవితాల్లో కొంగొత్త వెలుగులు తేవాలని, అంతులేని ఆనందం, శ్రేయస్సు, ఆరోగ్యం, సంపదలతో వర్ధిల్లాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆకాంక్షించారు. బుధవారం ఈ మేరకు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. చీకటిని పారదోలి వెలుగులు నింపే పండుగగా, చెడుపై మంచి విజయానికి ప్రతీకగా దీపావళి పండగను జరుపుకుంటామని, ఈ దీపావళి అందరికీ విజయాలను కలుగ జేయాలని తెలిపారు. అందరి ఇంట్లో సిరులు పండాలని, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలన్నారు.

మద్యం అక్రమ విక్రేతలు అరెస్ట్

క్రోసూరు: గుంటూరు జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఎస్.శ్రీనివాసరావు, క్రోసూరు ఎక్సైజ్ స్టేషన్ సీఐ టి.తులసి, సిబ్బంది బెల్లంకొండ మండలం వెంకటాయపాలెం గ్రామంలో బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో తెలంగాణకు చెందిన 64(41.6 లీటర్లు) బాటిళ్ల బీర్లు, 110 క్వార్టర్ (19.8 లీటర్ల) ఆంధ్ర మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. నిందితులు బాణావత్ బద్రునాయక్, భూక్యా శివకృష్ణనాయక్ , రూపావత్ రాజానాయక్‌లను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వివరించారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ ఎస్.శ్రీనివాసరావు, క్రోసూరు ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాసు, సిబ్బంది పాల్గొన్నారు.

మెనూ పాటించకుంటే క్రిమినల్ చర్యలు

- హాస్టల్ వార్డెన్లు, ప్రిన్సిపాళ్లను హెచ్చరించిన కలెక్టర్
- కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష

నరసరావుపేట: ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో నిబంధనల మేరకు మెనూ పాటించాలని, అతిక్రమించిన వారిపై క్రమశిక్షణ, క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సాంఘిక, వెనుకబడిన తరగతులు, గిరిజన సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై సంబంధిత హాస్టల వార్డెన్లు, ప్రిన్సిపాళ్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వసతి గృహంలో మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా, పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. నిరంతర నీటి సరఫరా, పరిశుభ్రత, ఫ్యాన్లు, వెలుతురు సరిగా ఉండేలా లైటింగ్ ఉండాలన్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు విధిగా పాటించాలన్నారు. వసతి గృహాలలో విద్యార్థులచే పనులు చేయించరాదన్నారు. బాలికల వసతి గృహాలలో ప్రహరీ, ఫెన్సింగ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. వసతి గృహాలలో నైట్ వాచ్‌మెన్‌లు ఉండాలన్నారు. ప్లస్ టూ వసతి గృహాలలో నైట్ వాచ్‌మెన్‌లు విధిగా పరిస్థితులు గమనించాలన్నారు. వచ్చేనెల రెండో వారం నుంచి అధికారులతో కలసి వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు. గిరిజన సంక్షేమ వసతి గృహాల నిర్వహణ మెరుగుపరచుకోవలసిన అవసరం ఉందన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఓబులు నాయుడు, వెనుకబడిన తరగతుల అధికారి నాగేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖాధికారి వరలక్ష్మి, సంఘీక సంక్షేమ శాఖ వసతి గృహాల జిల్లా అధికారి పద్మజ పాల్గొన్నారు.

ట్రామా వైద్య సేవలకు ప్రాధాన్యం

- గుంటూరు జీజీహెచ్ పూర్వ వైభవానికి కృషి
- సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో ట్రామా వైద్య సేవలకు తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ అన్నారు. ఏడు జిల్లాలకు చెందిన రోగులు, రోడ్డు ప్రమాద బాధితులు అత్యవసర చికిత్సల కోసం ఇక్కడికి వస్తుంటారని గుర్తుచేశారు. సకాలంలో క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. జీజీహెచ్‌లో ట్రామా ఆపరేషన్ థియేటర్ సత్వర నిర్మాణానికి కృషి చేస్తానని వెల్లడించారు. బుధవారం జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జీజీహెచ్‌కు పూర్వ వైభవానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన్ను పలు వైద్య విభాగాలకు ప్రతినిధులు కలిసి అభినందనలు తెలిపారు.

అవతరణ దినోత్సవంలో పిడుగురాళ్ల కవి రచనకు చోటు

పిడుగురాళ్ల: రాష్ట్ర అవతరణ దినోత్సవంలో ఏర్పాటైన గానలహరిలో తన రచనకు చోటు దక్కడంపై రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పిడుగురాళ్లకు చెందిన కవి వైహెచ్‌కే మోహన్‌రావు ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలోని ఆంధ్రభవన్‌లో నవంబర్ 1వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దినోత్సవంలో ఏర్పాటైన గానలహరిలో ''జయహో జయ జయహో జయ జయహో జననీ, శుభమస్తు..విజయోత్సవం భావని ఆంధ్రావని''. అంటూ సాగే తన రచనకు చోటు లభించిందని తెలిపారు. రాష్ట్ర ప్రాశస్త్యాన్ని ఆవిష్కరించే వివిధ అంశాలు ఈ గీతంలో ఉంటాయన్నారు. ప్రజా గాయకుడు, అమరావతి సాంస్కృతిక కన్వీనర్ పీవీ రమణ తన గీతానికి బాణీ, సంగీతాన్ని సమకూర్చి తన గాయక బృందంతో కలిపి ఆలపించారన్నారు.

నెట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక పోటీలు


క్రీడా జ్యోతి వెలిగించి పోటీలు ప్రారంభిస్తున్న ఏఎంజీ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ మహంతి

చిలకలూరిపేట: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా నెట్‌బాల్ అండర్–14, అండర్ –17 బాలబాలికల జట్ల ఎంపిక పోటీలు ఏఎంజీ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించారు. పోటీలను ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ మహంతి క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ పోటీలకు బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల నుంచి 256 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనపర్చిన క్రీడాకారుల నుంచి జిల్లాజట్లను ఎంపిక చేశారు. అండర్–14 బాలికల విభాగంలో 12 మందిని, బాలుర విభాగంలో 12 మందిని, అండర్ –17 బాలికల విభాగంలో 12 మందిని, బాలుర విభాగంలో 12 మందిని ఉమ్మడి గుంటూరు జిల్లా జట్లకు ఎంపిక చేశారు. ఎంపికైన వారు త్వరలో నిర్వహించే రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలలో పాల్గొంటారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి సురేష్ కుమార్, టోర్నమెంట్ అబ్జర్వర్‌లు రమాదేవి, షేక్ బాజి, ఏఎంజీ వైస్ ప్రెసిడెంట్ ఎడ్విన్‌పాల్, స్కూల్ హెచ్ఎం కె.కృపాదానం, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూటమి సమావేశంలో జనసేనకు అవమానం

- జనసేన రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీని స్టేజ్‌పైకి పిలవని వైనం
- సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి, ఎంపీ లావు, ఎమ్మెల్యేలు
- తీవ్ర మనస్థాపంతో బయటకు వచ్చిన జిలాని


సమావేశంలో మంత్రి గొట్టిపాటిని సన్మానిస్తున్న ఎంపీ లావు, ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు

నరసరావుపేట: టీడీపీ కూటమి నాయకుల సమావేశంలో స్థానిక జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానికి తీవ్ర అవమానం జరిగింది. దీనిపై జనసేన నాయకులు అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. వివరాలు.. పల్నాడు రోడ్డులో ఉన్న ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం సాయంత్రం పల్నాడు జిల్లా కూటమి నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. దీనికి ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతో పాటు నియోజకవర్గంలోని ఏడుగురు టీడీపీ ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, కన్నా లక్ష్మీనారాయణ, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, యరపతినేని శ్రీనివాసరావు, భాష్యం ప్రవీణ్, ప్రత్తిపాటి పుల్లారావు, డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, టీడీపీ జిల్లా అధ్యక్షుడితో పాటు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆలోకం సుధాకర్‌బాబు, టీడీపీ నాయకులు కోడెల శివరామ్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, కపలవాయి విజయకుమార్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. వారందరినీ స్టేజ్‌పైకి ఆహ్వానించారు. తనను స్టేజ్‌పైకి పిలవకపోవటంతో హాజరైన సయ్యద్‌జిలానీ అవమానానికి గురై సమావేశం నుంచి బయటకు వచ్చేశారు. గత ఎన్నికల్లో కూటమి టీడీపీ అభ్యర్థి డాక్టర్ చదలవాడ విజయానికి సయ్యద్ జిలాని విశేష కృషి చేశారు. ఆయనను చూసి ముస్లిం మైనార్టీలు చాలామంది టీడీపీ వైపు మొగ్గారు. 2019లో జనసేన అభ్యర్థిగా ఒంటరిగా పోటీచేశారు. గత కొన్నిరోజులుగా అతనికి, స్థానిక ఎమ్మెల్యేకు సఖ్యత లేదు. ఎంపీ లావుతో సన్నిహితంగా ఉంటున్న జిలానీ స్థానిక ఎమ్మెల్యేకు దూరంగా ఉంటున్నారు. ఇటీవల మద్యం దుకాణాల కేటాయింపులో జిలాని తన వర్గానికి ఒక షాపు అడిగినా టీడీపీ నాయకులు ఎవరూ పట్టించుకోలేదు. దేనిలోను జనసేనకు ప్రాధాన్యత ఇవ్వకపోవటంతో ఆయనతో పాటు ఆ పార్టీ వర్గీయులు అగ్గిమీద గుగ్గిలమౌతున్నారు.

ఇన్‌చార్జి మంత్రికి సన్మానం..

కాగా, ఈ సమావేశంలో ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు, నాయకులు ఘనంగా సన్మానించారు. మాట్లాడిన వక్తలు వచ్చే నీటి సంఘాలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చూపించి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఎన్టీఆర్, డాక్టర్ కోడెల విగ్రహాలకు నివాళులు అర్పించారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితా విడుదల

గుంటూరు ఎడ్యుకేషన్: మున్సిపల్ ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులకు సంబంధించిన సీనియార్టీ జాబితాను డీఈవోజీఎన్‌టీబ్లాగ్‌స్పాట్.ఇన్ సైట్‌లో పొందుపర్చినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సీనియార్టీ జాబితాపై అభ్యంతరాలు ఉంటే షెడ్యూల్ ప్రకారం నవంబర్ ఒకటో తేదీన జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో లిఖితపూర్వకంగా సమర్పించాలని సూచించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ APOSS ద్వారా ప్రైవేట్ - 10th / ఒకే సంలో ఇంటర్, దూరవిద్య ద్వారా BA/ B.Com, B.Sc/ M.A/ M.Sc/ MBA/ MCA, శ్రీ వర్షిని, 2/6, బ్రాడీపేట, గుంటూరు-2 ✆ 9440214612/ 9553534072/ 9652146801
■ రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్ : డిగ్రీ, PG, B.Tech, డిప్లొమా, D&B-ఫార్మసీ, D.Ed(ఉర్దూ), B.Ed, B.P.Ed, MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్),GNM చివరి అవకాశం.8866977112

REAL ESTATE
■ అతి త్వరలో గుంటూరు, పొన్నెకల్లు, రావెల రోడ్‌లో ప్రారంభం కానున్న మా 16వ నూతన APCRDA ప్రాజెక్ట్‌కు మార్కెటింగ్ టీమ్స్ (GM & MM లు) కావలెను. సంప్ర: 16/3 అరండల్ పేట, గుంటూరు. 95736 25599

PLOT FOR SALE
■ గుంటూరు గోరంట్ల లాంఫామ్ ఎదురు అంజలి 3వ లే అవుట్‌లో ప్లాట్ నెం–420 అమ్మబడును. గుంటూరు జన చైతన్య వెంచర్‌లో, సీడ్ క్యాపిటల్‌లో ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర: 9888410052.

SERVICES
PEST CONTROL
■ Best Pest Control Solutions. చెదల నివారణ ✆8121699919

WANTED
■ ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO,క్లర్క్,క్యాషియర్,బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను (M/F). ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో సంప్ర: Job Loc : Guntur District. Cell: 8919613904.
■ సైట్ సూపర్వైజర్లు కావలెను.బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ నందు అనుభవం ఉండవలెను. మ్యారేజ్ అయి ఉండవలెను. విద్యా అర్హతలు: బిటెక్ సివిల్ చేసి ఉండవలెను. జీతము: 15000/- నుండి 25000/- వరకు ఇవ్వబడును. పనిచేయు స్థలము: మాస్టర్‌మైండ్స్, గుంటూరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 89784 80429
■ వంట మనిషి కావలెను: గుంటూరు పట్టణములో ఏ.టి. అగ్రహారం నందు గృహములో వెజ్ మరియు నాన్‌వెజ్‌లో అన్ని రకముల వంటలు చేయుటకు అనుభవము కలిగిన (ఆడ) వంట మనిషి కావలెను. ✆ 9398991579
■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818892.
■ ప్రముఖ కేబుల్ సంస్థ నందు నెల్లూరు RN పేట, కావూరు, బుచ్చి, అరవిందనగర్ ఫీల్డ్ వర్క్ చేయుటకు వర్కర్స్ కావలెను. Male, Q:10th,ITI, ఇంటర్, Sal: 12000/- to 15000/- Ph: 9494829191, 9115456456
■ Marketing Exe. (M) Full Time / Part Time Q: Degree. Good Communication Skill & Computer Knowledge. Cont: 80994 21176
■ Teachers for Primary & Eng. Subject (4th Class-10th Class) Sal.Basad On Market Standards. Nirmala Convent, A.T. Agraharam, Guntur. 89774 60480
■ గుంటూరు ప్రఖ్యాతిగాంచిన ఎలక్ట్రికల్ 2 వీలర్ కంపెనీ నందు పనిచేయుటకు లేడి కంప్యూటర్ ఆపరేటర్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: 98666 15888
■ హాస్పిటల్ సూపర్‌వైజర్స్ డ్యూటీ డాక్టర్స్, ఫామ్–డి MBBS కావలెను. కొత్తవారికి ప్రాధాన్యత. ఆహల్య నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 92464 27459
■ తెనాలిలోని ప్రముఖ దంత వైద్యశాల నందు పనిచేయుటకు ట్రైనెడ్ లేడీ అసిస్టెంట్ లేడీస్టాఫ్ కావలెను. మంచిజీతం, లోకల్ వారికి ప్రాధాన్యం. సంప్ర: 08644–228103
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీ. 18K Ph: 9160900024/ 9640400073

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ఈ పెట్టెలో ప్రకటన కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా ప్రతికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
రింగ్‌రోడ్డు బ్రాంచ్, 40-9-27, రింగ్ రోడ్డు, క్రింద అంతస్తు, బెంజ్ సర్కిల్, విజయవాడ-520008, ఫోన్: (866) 2475029, 2485260, E-Mail : iob1067@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, రింగ్ రోడ్డు బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు చెల్లించవలసిన బకాయి మొత్తము + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, రింగ్‌రోడ్డు బ్రాంచి (బ్రాంచి కోడ్ - 1067) యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకొనబడిన బ్యాంక్ తనఖా/ఆధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "ఎక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.18-11-2024న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://ebkray.in/eauction-psb/bidder-registration నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

1) ఋణగ్రహీత & తనఖాదారుల పేరు & చిరునామా : 1. మెస్సర్స్ సబోస్ డ్రై ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఋణగ్రహీత), రిజిస్టర్డు చిరునామా : డి.నెం.20-8-124ఎ, వసుభారతి అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, అయోధ్య నగర్, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520003. యూనిట్ చిరునామా : డి.నెం.66-4-27, ఎన్‌టిఆర్ సర్కిల్ దగ్గర, ఏపీజీ రోడ్డు, పటమట, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520010. 2. శ్రీ కోన ఇమ్మాన్యుయేల్, తండ్రి : బాబురావు కోన, (డైరెక్టర్/ హామీదారు), డి.నెం.20-8/2-4ఎ/1, ఆదినారాయణ వీధి, 6వ లైన్, అయోధ్య నగర్, విజయవాడ - 520003 (ఆధార్ కార్డు ప్రకారం) 3. శ్రీ కోన సూర్య ప్రకాశరావు, తండ్రి : బాబురావు కోన, (డైరెక్టర్/ హామీదారు), డి.నెం.20-8/2-4ఎ/1, ఆదినారాయణ వీధి, 6వ లైన్, అయోధ్య నగర్, విజయవాడ - 520003 (ఆధార్ కార్డు ప్రకారం) 4. శ్రీ మధిర రాము, తండ్రి : మోహన రావు మధిర, 10-265, SRI IPL గన్నవరం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ - 521101 (ఆధార్ కార్డు ప్రకారం)

బకాయి మొత్తం : తేది.30.10.2024 నాటికి రూ.4,77,02,773/- NPA తేది.12.12.2023 డిమాండ్ నోటీసు తేది : 02.01.2024
డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : రూ.4,19,96,922.38/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.
స్వాధీనత నోటీసు తేది: 08.05.2024
స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: రూ.4,44,20,942.38/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తుల వివరములు:
ఆస్తి నెం.1 (వ్యవసాయేతర ఖాళీ భూమి) : ఆస్తి యజమాని : శ్రీ మధిర రాము, తండ్రి : మోహన రావు మధిర: ఆంధ్రప్రదేశ్ - 522403, గుంటూరు జిల్లా, సత్తెనపల్లి మున్సిపాలిటీ, వడ్డవల్లి గ్రామం వద్ద సమీప డోర్ నెం.11-5-42, సర్వే నెం.102 (డాక్యుమెంట్ నెం.1616/2021, తేది.17.02.2021) లోని ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి మోహన రావు గారి కుమారుడు అయిన మధిర రాము గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : యజమానుల భూమి ఎ.1.00 సెంట్లు, దక్షిణం : మందాడి శ్రీనివాసరావు గారికి చెందిన భూమి, పడమర : యజమానుల భూమి ఎ.1.00 సెంట్లు, ఉత్తరం : రోడ్డు. విస్తీర్ణం : ఎ.1.00 సెంట్లు (4840.00 చ॥గజలు)
రిజర్వుధర: రూ.3,32,45,000/- ధరావత్తు ధర : రూ.33,24,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-

ఆస్తి నెం.2 (నివాస ఫ్లాట్) : ఆస్తి యజమాని : శ్రీ మధిర రాము, తండ్రి : మోహన రావు మధిర: ఆంధ్రప్రదేశ్ - 522101, కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, చిన్న అవుటపల్లి గ్రామం వద్ద సర్వే నెం.151/2 లోని 5178.80 చ॥గజల మొత్తం విస్తీర్ణంలో 40 చ॥గజల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంతో గల శ్రీరామ్స్ గోల్డెన్ నెస్ట్ అపార్ట్‌మెంట్ లోని మైత్రి బ్లాక్ క్రింది అంతస్తు నందు 1360 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో, సమీప డోర్ నెం.7-134తో గల నివాస ఫ్లాట్ నెం. జిఎ-1 (విస్తీర్ణం 40.00 చ॥గజలు మరియు ఫ్లాట్ ఏరియా 896.51 చ॥అ॥లు) యావత్తు ఆస్తి మోహన రావు గారి కుమారుడు అయిన మధిర రాము గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : మద్దినేని వెంకయ్య గారికి చెందిన ఆస్తి, దక్షిణం : మధిర రాము, పడమర : మధిర రాము మరియు పంచాయితీ రోడ్డు, ఉత్తరం : మద్దినేని వెంకయ్య గారికి చెందిన ఆస్తి. విస్తీర్ణం : 40.00 చ॥గజలు మరియు ఫ్లాట్ ఏరియా 896.51 చ॥అ॥లు.,
రిజర్వుధర: రూ.20,00,000/- ధరావత్తు ధర : రూ.2,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-

2) ఋణగ్రహీత & తనఖాదారుల పేరు & చిరునామా: 1. మెస్సర్స్ టర్న్ అప్ ఫుడ్స్ (భాగస్వామ్య సంస్థ) (ఋణగ్రహీత), రిజిస్టర్డు చిరునామా మరియు యూనిట్: డి.నెం.14-179/8, ఆర్.ఎస్.నెం.768/1బి, ఫ్లాట్ నెం.8, నున్న మ్యాంగో మార్కెట్, విజయవాడ - 521212. డైరెక్టర్ / హామీదారు: 2. శ్రీ నల్లాల కిశోర్, తండ్రి : త్రిమూర్తులు నల్లాల (పార్ట్‌నర్ / హామీదారు), డి.నెం.17-1-9/ఏ, మందా వారి వీధి, పూర్ణానందం పేట, విజయవాడ - 520003 (ఆధార్ కార్డు ప్రకారం).3. శ్రీ మధిర రాము, తండ్రి : మోహన రావు మధిర (పార్ట్‌నర్ / హామీదారు/తనఖాదారు), 10-265, SRI IPL గన్నవరం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ - 521101 (ఆధార్ కార్డు ప్రకారం).

బకాయి మొత్తం : తేది.30.10.2024 నాటికి రూ.4,74,11,145/- NPA తేది.26.12.2022 డిమాండ్ నోటీసు తేది : 03.01.2023
డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : రూ.3,71,85,385/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.
స్వాధీనత నోటీసు తేది: 08.05.2024
స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: రూ.4,45,87,929.53 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: ఆస్తి నెం.1 (వ్యవసాయేతర ఖాళీ భూమి) : ఆస్తి యజమాని : శ్రీ మధిర రాము, తండ్రి : మోహన రావు మధిర: ఆంధ్రప్రదేశ్ - 522403, గుంటూరు జిల్లా, సత్తెనపల్లి మున్సిపాలిటీ, వడ్డవల్లి గ్రామం వద్ద సమీప డోర్ నెం.11-5-42, సర్వే నెం.102 (డాక్యుమెంట్ నెం.1617/2021, తేది.17.02.2021) లోని ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి మోహన రావు గారి కుమారుడు అయిన మధిర రాము గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : యజమానుల భూమి ఎ.1.00 సెంట్లు, దక్షిణం : మందాడి శ్రీనివాసరావు గారికి చెందిన భూమి, పడమర : యజమానుల భూమి ఎ.1.00 సెంట్లు, ఉత్తరం : రోడ్డు. విస్తీర్ణం : ఎ.1.00 సెంట్లు (4840.00 చ॥గజలు)
రిజర్వుధర: రూ.3,32,45,000/- ధరావత్తు ధర : రూ.33,24,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-

* రూ.50.00 లక్షలు మరియు అంతకంటే ఎక్కువ బిడ్‌తో విజయవంతమైనచో టిడిఎస్ @ 1% వసూలు చేయబడును.
ఇ-వేలం తేది మరియు సమయం: తేది.18-11-2024, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు మరియు https://ebkray.in/eauction-psb/bidder-registration ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోమేటిక్ ఎక్స్‌టెన్షన్ ఉండును.
ధరావత్తు చెల్లింపువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://ebkray.in/eauction-psb/bidder-registration పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 17-11-2024, రాత్రి 11.45 గంటలలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.
బ్యాంకుకు తెలిసినంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు
ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.04-11-2024 నుండి
ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:04-11-2024 నుండి
ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.17-11-2024, రా॥ 11.45 గం॥ల వరకు
* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.
* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : (1) https://ebkray.in/eauction-psb/bidder-registration, (2) www.psballiance.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, 40-9-27, రింగ్ రోడ్డు, క్రింద అంతస్తు, బెంజ్ సర్కిల్, విజయవాడ-520008. ఫోన్ : 0866-2475029 (జనరల్), 2485260 (మేనేజర్), సెల్ : 92840 42036 లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s PSB Alliance, రిజిస్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: psba@psballiance.com (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.
తేది : 30-10-2024, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్